




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 08 | బుధవారం 08-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## నేడు విశాఖకు ప్రధాని మోడీ

**ఏర్పాట్లను పరిశీలించిన పురందేశ్వరి**

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం**

**విశాఖపట్టణం,జనవరి7:**



విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷–లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్




**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

**భూకంప తీవ్రతతో 36మంది మృత్యువాత**



**న్యూఢిల్లీ,జనవరి7:** నేపాల్–టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా.. మరో 38 మంది త్రీవంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్–టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కార్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కెటిఆర్‌కు ఈడి మరోమారు నోటీసులు

**16న విచారణకు రావాలని ఆదేశం**



**హైదరాబాద్,జనవరి7:** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

**పట్నా,జనవరి7:** ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. బీపీఎస్సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టా రు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

**తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..**



**హైదరాబాద్, జనవరి 07:** హైడ్రా విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మంగళవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు తెలంగాన హెూం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఎవరైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే వారిపై హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దాని ఆధారంగా హైడ్రా పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. ఈ మేరకు ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు హెూంశాఖ ఉత్తర్వుల్లో ప్రకటించారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌కి కావాల్సిన పోలీస్ సిబ్బందిని కేటాయించాలంటూ రాష్ట్ర డీజీపీకి హెూంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

**హైడ్రాకు గుడ్ న్యూస్..**

బతుకమ్మకుంటపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. బతుకమ్మ కుంట స్థలం తమదంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఇవాళ హైకోర్టు ఇచ్చిన ఫైనల్ జడ్జిమెంట్‌లో బతుకమ్మ కుంటను.. కుంటగానే గుర్తించింది. బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో హైడ్రాకు మరింత జోష్ వచ్చింది. త్వరలో చెరువు పునరుద్ధరణకు హైడ్రా చర్యయలు చేపట్టనుంది. 1962 లెక్కల ప్రకారం మొత్తం 14 ఎకరాల 6 గుంటల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. తాజా సర్వే ప్రకారం అక్కడ 5 ఎకరాల 15 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉంది. ప్రభుత్వం తరపున సంబంధిత పత్రాలను కోర్టుకు సమర్పించి.. అనుకూలమైన తీర్పు రావడంలో హైడ్రా కృషి చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రా లీగల్ బృందంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులను కమిషనర్ రంగనాథ్ సన్మానించారు.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

**అంతగా డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు**



**హైదరాబాద్,జనవరి7:** దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## తప్పుడు కేసులు పెట్టి శునకా ఆనందం పొందుతారా

**ఎన్ని కేసులు పెట్టిన బయపడం... రాజ్యాంగం ప్రకారమే మా పోరాటం**

**ఏదో జరుగుతుంది అని భ్రమలో వున్న కాంగ్రెస్**

**ప్రభుత్వ పోలీస్ తీరు పై ఫైర్ అయిన బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ ప్రతినిధి.జనవరి07**

తప్పుడు కేసులు పెట్టి శునకా ఆనందం పొందుతూ రాష్ట్ర ప్రభుత్వం చిట్టి నాయుడు ఏదో జరుగుతుందనే భ్రమలో ఉన్నారని ఎన్ని కేసులు పెట్టిన బయపడంఅని.. రాజ్యాంగం ప్రకారమే పోరాటం చేస్తామని ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా న్యాయపరమైన పోరాటం చేస్తామని బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ–కారు కేసులో సుప్రీంకోర్టులో తన పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తనపై అక్రమ కేసులు పెట్టారని ఆయన మండిపడ్డారు. రాజకీయంగా కక్ష సాధింపు కేసు అని తెలిసినా కూడా ఏసీబీ విచారణకు హాజరయ్యానని, కానీ ప్రభుత్వం తన హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తిస్తోందని ఆరోపించారు.

**నా న్యాయవాదిని ఎందుకు అనుమతించారు**

ఉప్పు : విచారణకు లాయర్లతో రావద్దని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. లాయర్ల సమక్షంలోనే విచారణ



చేపట్టాలని, చట్టపరమైన రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయిస్తానని ఆయన ప్రకటించారు. ఫార్ములా ఈ–కారు కేసులో ఏం జరగబోతుందో కొందరు మంత్రులు ముందే చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. విచారణ సచివాలయంలో జరగదని, మంత్రుల పేషీలోనూ జరగదని, న్యాయస్థానాల్లోనే జరుగుతుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేతలకు కూడా ఇలాంటి అనుభవాలు ఎదురైతే కోర్టుకే వెళ్లారని కేటీఆర్ గుర్తు చేశారు.


# వామ్మో.. మానుకోట విలేకరుల

# గోల్ మాల్

## లిస్టునే తారు మరు చేసింది ఎవరు

- ఇటీవల ఇచ్చిన 58 జర్నలిస్ట్ ల లిస్టు పై గత డీపీఆర్ఓ సంతకం ఫోర్జెరినా, లేక తాగిన మైకంలో గత డీపీఆర్వో తప్పిదం చేసాడా!
- ప్రభుత్వం దగ్గర గెజిట్ గా ఉన్న లిస్టు ఒకటి ఉంటే డీపీఆర్ఓ ఆఫీస్ లో బురిడీ లిస్టుగా ఇంకొకటి ప్రత్యేక్షం..
- కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి

**ఇటీవల గత టీఆర్ఎస్ ప్రభుత్వం గత కలెక్టర్ శాశంక చలువతో 58 మంది జర్నలిస్టులకు ప్రత్యేక జీవో తయారుచేసి బిపిఎల్ పథకం పేరున నివేషణ స్థలాలు ఇచ్చారు.. ఆ లిస్టు మొత్తం నామ్స్ కు విరుద్ధంగా తప్పులతడకగా ఉన్నది.. అర్వతలేని జర్నలిస్టుకు 58 మందిలో చోటు కల్పించారు. అని కొంత మంది జర్నలిస్టులు జిల్లా కోర్టు ఆపై కోర్టు ను ఆశ్రయించారు, అధికారులకు,చెవికి ఎక్కదు,ఇదంతా కొనసాగే ప్రక్రియగా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.మొత్తం మీద నీవేషణ స్థలాల పేరున జర్నలిస్టుల్లో కుంపటి రాజేసిన పాపం మొత్తం జర్నలిస్ట్ లకు ప్రతినిధి గా వ్యవర్తిస్తున్న, పుట్టు బానిస తత్వం తో పండిన ఉత్త శరీరం, వంది మాగదిదే అనేది జర్నలిస్ట్ మిత్రులు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.. అయితే ఇదంతా ఒక ఎత్తు అయితే!**



| | | |
|---|---|---|
| ct(Mahabubabad) | 9550955937 | |
| ct(Mahabubabad) | 8106685997 | MHBD0240 |
| ct(Mahabubabad) | 9440967794 | MHBD0380 |
| ct(Mahabubabad) | 8978721465 | MHBD0387 |
| ict(Mahabubabad) | 9948408744 | MJHBD0365 |
| rict(Mahabubabad) | 6304335424 | MHBC0385 |
| rict(Mahabubabad) | 9000439188 | APPLIED |
| rict(Mahabubabad) | 9848845245 | APPLIED |


Under RTI Act - 2005
Tahsildar / Tahsildar
MAHABUBABAD
DPRO
MAHBAD

ప్రభుత్వం దగ్గర గతం డీపీఆర్ వో సంతకం తో భద్ర పరిచిన 58మంది విలేకరుల నీవేషణ స్థలల లిస్టు

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి**
**మహబూబాబాద్ జనవరి 7:**

"డీపీఆర్వో ఆఫీస్ లో ఇంకో లిస్టు లిస్టు ప్రత్యేక్షం అయ్యింది. ప్రభుత్వం దగ్గర ఉన్న లిస్టుకు సంబంధం లేని ఇంకో లిస్టు ప్రత్యేక్షం కావడం వెనుక ఎవరి హస్తం ఉన్నది అనేది అధికారులు నిగ్గు తేల్చి వెంటనే స్పందించి ప్రభుత్వం దగ్గర ఉన్న వర్జినల్ లిస్టు లో ఉన్న లబ్ధి దారునికే నీవేషణ స్థలాన్ని హ్యాండోవర్ చెయ్యాలి,


లేకుంటే మానుకోట లో జర్నలిస్టుల్లో రగిలిన నిప్పు రావణా కాష్టంగా మారుతొందని అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి, ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించి, రెండవ సారి నివేషణా స్థలాన్ని కొట్టేసిన ఆ అర్హత లేని జర్నలిస్ట్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవా లని,ప్రధాన పత్రికల యాజమాన్యాలు కూడ అలా ంటి వారి అనైతికత పై వేటు వేయాలి జర్నలిస్తులకు బీపీల్ కింద ఇచ్చే సంప్రదాయం పై ద్వేశాన్ని చిమ్మి అధికారులను తప్పుదోవ పట్టించిన అర్ధఆయుష్షు వెధవ పై చర్యలు తీసువాలని నష్టం జరిగి అవమానానికి గురైన వృత్తి ధర్మం పాటించే ఓ సీనియర్ జర్నలిస్ట్ కోరుకుంటున్నాడు.



9848845245 | API
Issued Under RTI
Dy Tahsildar / Ta
MAHABUBAB
DPRO
istrict Public Relations



## 58మంది జర్నలిస్ట్ లిస్టు లో గోల్ మాల్ తెలిస్తే
## దిమ్మ తిరుగుతోంది




| | | | | | |
|---|---|---|---|---|---|
| | AB News | JELLI SRAVAN KUMAR | J.Peddulu | | |
| 35 | AB News | JERIPOTHULA MADHU | J.Muthaiah | Correspondent | District |
| 36 | Jai Telangana TV | PADMAM VIKRANTH | | Correspondent cum Cameraman | District |
| 37 | Jai Telangana TV (INB News) | ALAKUNTLA SRINIVAS | P.Bikshapathi | Correspondent | |
| 38 | Ma Telangana TV | KARAM JEEVAN | A.Saraiah | Reporter | District |
| 39 | News 9 Today | CHIRRAGONI UDAYDHEER | K.Upender | Reporter | District |
| 40 | Sakshi | EERAGANI BIKSHAM | Ch.Venkateswarlu | Reporter | District |
| 41 | Bahujana TV News | CHATLA.KIRAN KUMAR | E.Ramachandru | Staff Reporter | District |
| 42 | Sri Maruthi Digital Cable Netw | INJAMURI VISHNU KUMAR | Ch.Venkataiah | Correspondent | District |
| 43 | Bathukamma TV | NALLAKUNTLA KARUNAKAR | I.Venkata Ramanaiah | Correspondent cum Cameraman | D |
| 44 | News 9 Today | POTHUGANTI SATHISH | N.Ramaiah | Reporter | District |
| 45 | PRASARA BHAR | | P.Upendrachary | Correspondent cum Cameraman | District |

గత డీపీఆర్వో మతి ఉండి చేశాడా! ఆయనకు మధ్య మత్తు ఎక్కించి అర్హత లేని మాయ గాళ్ళ జర్నలిస్ట్ ల అవతారం ఎత్తి ఎవరి పని వారు కానించు కున్నారా! లేక ప్రజలకు ఆదర్శనంగా స్ఫూర్తి గా ఉండవలసిన ప్రధాన పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులే గత కలెక్టర్ శశాంక ను బుట్టలో వేసుకొని బురిడీ కొట్టించి రెండవ సారి సిగ్గు లేకుండా నివేషణ స్థలం కొట్టేశారా... అంటే నిజమే అనే సమాధానాలతో పాటు మానుకోట పౌర సమాజం,విస్తుపోయే గోల్ మాల్ బురిడీ బాగోతం తెర మీదికొచ్చింది. 58మంది నీవేషణ స్థలాలు పొందిన జర్నలిస్ట్ ల లిస్టు గెజిట్ అయ్యింది,కాని ఆ లిస్టులో ఉన్న ఓ లబ్ధి దారుడు అంటే ప్రధాన జర్నలిస్ట్ సంగంగా చెలామణి అవుతున్న ఆ సంఘ నాయకుడికి ఇష్టం లేదు కనుక అతన్ని 58మందినుండి తప్పించాలి అనే దురు ద్యేశ్యంతో మరొక ప్రధాన పత్రిక లో పనిచేసే లోభి జర్నలిస్ట్ పేరును ఎక్కించాడు. పేరు ఎక్కించుకున్న జర్నలిస్ట్ కూడ అర్హత లేని వ్యక్తి అనేది గమనార్హం.. అయితే గెజిట్ అయ్యాక చేర్పులు మార్పులు చేసే ముందు పై అధికారులతో సంప్రదించ కుండానే డీపీఆర్ ఓకు పూటుగా తాగించి, అతని బుజాలపై తప్పును ఉంచి పేల్చారు అని తెలుస్తోంది.. 58మంది లిస్టులో 40 సీరియల్ నంబర్ పై ఉన్న ఓ సీనియర్ జర్నలిస్ట్ పేరును రౌండప్ చేసారు ఆ ప్లేస్ లో స్కెచ్ పెన్ను తో "సాక్షి... బి" పేరు పెట్టుకున్న లిస్టు గెజిట్ అయ్యింది ఇది ప్రభుత్వం దగ్గర సమాచారంగా పొందు పరిచి ఉన్నది, వర్జినల్ లబ్ధి దారుడిని తొలగించలేదు.ఇక్కడే అసలు మోసం జరిగిందని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
## చేసిన తెలంగాణ హెూం శాఖ

**ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే వారిపై ఇక హైడ్రా పోలీస్ స్టేషన్ లో కేసులు.**
**బుద్ధభవన్ లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు.**
**స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా ఏసీపీ స్థాయి అధికారి.**
**హైడ్రా పోలీస్ స్టేషన్ కి కావలసిన పోలీస్ సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు**




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జనవరి 7:**

తెలంగాణా ప్రభుత్వం హైడ్రా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసింది బుద్ధ భవన్ లో ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయింది, ముఖ్యం గా ప్రభుత్వం స్థలాలు, చెరువులు, నాళాలు కబ్జా చేసిన వారిపై హైడ్రా పోలీస్ స్టేషన్ కేసులు నమోదు చేస్తుంది, అలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదులను స్వీకరిస్తోంది హైడ్రా పోలీస్ స్టేషన్ కు కావాల్సిన సిబ్బంది ని కేటాయించాలి అని రాష్ట్ర డీజీపీ ని కోరింది. ఇక పై ప్రభుత్వభూములు చెరువుల కు నాలాలకు భద్రత ఉంటుంది అని సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి జనవరి 7**

దంతాలపల్లి మండలం వాళ్లే తండ గ్రామంలో ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో పలు తండాలకు మరి గ్రామాలకు సీఎంఆర్ చెక్కులు గడపగడపకు తిరిగి పంచిన బట్టు నాయక్ ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్ చైర్మన్ సంపేట రాము ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము వాసు సెక్రటరీలు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు తాజా మాజా సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**



**తొర్రూరు తొలి సమయం జనవరి 7**

ఇరిగేషన్ శాఖ అధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్యాకేజి 6 కింద ఉన్న పాలకుర్తి రిజర్వాయర్ మరియు చెన్నూర్ రిజర్వాయర్ పనుల పురోగతిపై చర్చించారు సాగునీటి పరిస్థితి పంటల సాగునీరు అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు పాలకుర్తి రిజర్వాయర్ మరియు చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం నిర్మాణం నీటి విలువ సామర్థ్యం పై వివరాల అడిగి తెలుసుకున్నారు వీటిని నిర్దేశిత గడపలకు పూర్తి చేసి సాగునీటి అవసరాలు తీర్చాలని ఆదేశించారు నిధుల కేటాయింపు కోసం తగిన ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు గ్రామస్తులు రైతుల ఎదుర్కొంటున్న నీటి సమస్యలు ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వాటిని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈ ఇల్లు ఏ ఇల్లు సంబంధిత అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

**పిడిజి లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు**


**తొర్రూరు తొలి సమయం జనవరి 7**



సీనియర్ లయన్ కందుకూరి రాజు జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో లయన్ రాజు ఆర్థిక సహాయం చే జడ్పీహెచ్ఎస్ జయంతి కాలనీ మడూరులోని పదవ తరగతి విద్యార్థులకు 8 వేల రూపాయల విలువగల ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందించారు ముఖ్యఅతిథిగా హాజరైన పి డి జి లయన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ పేదరికం చదువుకు ఆటంకం కాదని, విద్యార్థులకు కావలసింది పాఠ్యపుస్తకాలు మొదట చదువు, ఏమి చదువుతున్నావు అని అడుగుతారు కావున విద్యార్థులు చదవటం అలవాటు చేసుకున్నట్లయితే రకరకాల నైపుణ్యాలు పొందవచ్చు అని నోరా చదవాలని అప్పుడు జ్ఞాపకశక్తి ఉచ్చారణ ద్వారా మాత్రమే జ్ఞానాన్ని పొందవచ్చు అని, వెనుకటి కాలంలో మౌఖిక పఠణం ఎక్కువగా ఉండేది కోశాధికారి లయన్ శంకర్ మాట్లాడుతూ మీరు మంచిగా చదువుకున్నట్లయితే మీకు కావలసిన సహాయ సహకారాలు అందించడానికి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ముందుంటుందన్నారు. జెడ్ సి లయన్ శ్రీదేవి మాట్లాడుతూ మీరెంతో అదృష్టవంతులని మీకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం ద్వారా మరియు మాలాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా వస్తున్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకొని 100% ఫలితాలు సాధించాలని కోరారు. సీనియర్ లయన్ దామెర సురేష్ మాట్లాడుతూ మీరు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఏ డి సి ఎస్ లయన్ రేగురి వెంకన్న మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారము నైతిక విలువలు పొంది జ్ఞాన సమర్ధన చేసి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరైన లయన్స్ సభ్యుల మధ్య లయన్ రాజు గారి చేత కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించినందుకు వారంతో ఆనందించి ఈ సహాయాన్ని అందించే అదృష్టం నాకు దక్కినందుకు వారు ఎంతో సంతోషపడ్డారు. మరియు భాగ్యలక్ష్మి కోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ప్రతిరోజు నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఏడీసీఎస్ లయన్ రేగురి వెంకన్న ఆధ్వర్యంలో రైతులకు మరియు వాహనదారుల డ్రైవర్లకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్ రేగురు యశ్వంత్ మొదలగువారు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**మొగుళ్లపల్లి మండలం:**
అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(మంగళవారం) భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 36 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ లబ్దిదారులకు రూ.36,04,176 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రోజుకు 18 గంటల కష్టపడుతున్నట్లు తెలిపారు.

**యంజేపీ స్కూల్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ..**
మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్య కు ఎమ్మెల్యే ఫోన్ చేసి మిషన్ భగీరథ నీటిని రెగ్యులర్ గా ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి స్కూల్లో స్టూడెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ఎస్టిమేట్స్ లను ఈరోజే వేసి తీసుకురావాలని ఆదేశించారు.

# ఓం నారాయణ అక్రమించుకున్న ప్రభుత్వ భూమినీ తక్షణమే సర్వే చేయాలి

**- లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్**

**మహబూబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి కి (ఆర్డీవో )మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ బృందం**

**స్పందించిన ఆర్డీవో,చర్యల కోసం రంగం సిద్ధం**

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి7:**
జిల్లా కేంద్రం లోని 107 సర్వే నెంబర్లో 1-34 గుంటల ప్రభుత్వ భూమిని దర్జాగా అక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకొని నెలకు కోటి రూపాయలు కిరాయి తీసుకుంటూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న అతనిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్ పి ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఎల్ హెచ్ పీఎస్ జిల్లా బృందం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అప్పజెప్పాలని, కబ్జాదారులను జైలుకు పంపాలని అన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి అతనిపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు



వెంకటేష్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మంగీలాల్ నాయక్, వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాందాస్ నాయక్, కార్యదర్శి బాలు నాయక్, కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్,బయ్యారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,గార్ల మండల ఇన్చార్జి రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

# మొదటి కాన్పులోఆడ పిల్లలు ఉండి రెండో సారి గర్భం దాల్చిన వారిపై నిఘా పెట్టాలి

**- ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సవించాలి - మాత శిశు రక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం**

**తొలి సమయం మహబూబాబాద్, జనవరి.7**
మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలకు ప్రోత్సహించాలని అదేవిధంగా సాదారణ ప్రసవాలను ప్రోత్స హించుటకు గర్భిణీ స్త్రీలను మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గత నెలలో జరిగిన అబార్షన్ల పై సమీక్షించి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి రెండోసారి గర్భం దాల్చిన వారిపై గట్టి నిఘా ఉంచాలని, సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ కేసులను వంద శాతం పూర్తి చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను వంద శాతం చేయాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో



ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుదీర్ రెడ్డి , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**కుప్పం,జనవరి7:** మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యవయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్ధ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏపీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ జనవరి 7:**



హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు.రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని,దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి,బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

**ప్రభుత్వం తప్పలను ఎత్తి చూపుతూనే ఉంటాం**

**హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు**

**మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ**

**హైదరాబాద్,జనవరి7:**
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం.

